ప్రజాశక్తి
శుక్రవారం 10 మే 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వర్షానికి కరిగిపోయిన పచ్చి ఇటుక

భారీ వర్షంతో
ఇటుకబట్టీలకు తీవ్ర నష్టం

నేలకొరిగిన చెట్లు, స్తంభాలు

ప్రజాశక్తి-వేమూరు

నియోజకవర్గంలో గురువారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో జన జీవనం అస్తవ్యస్తమైంది. కొల్లూరు, వేమూరు, భట్టిప్రోలు మండలాల్లో ఈదురుగాలతో కూడిన వర్ష బీభత్సానికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొల్లూరు మండలంలో తయారుచేస్తున్న ఇటుక బట్టీలకు వర్షం తీవ్ర నష్టాన్ని కలిగించింది. కళ్లాల్లో ఉన్న పచ్చి ఇటుక వర్షం ధాటికి తడిసి ముద్దయింది. దీని కారణంగా వ్యాపారులు రూ.లక్షలు నష్టపోయారు. ఎండిపోయిన పచ్చి ఇటుక తడిసి.. నీటిలో కరిగిపోవడంతో తయారీకి వినియోగించిన మట్టి పనికిరాదని ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజుల వరకు వాతావరణం అనుకూలిస్తే పూర్తి స్థాయిలో ఇటుక తయారీ పరిశ్రమలు చేపట్టే వారమని, ముందుగానే అనుకోకుండా వర్షం పడటంతోనే నష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే ఇటుకరాయి కొనుగోళ్లు లేక అప్పులు చేసి మరీ ఇటుక తయారీచేసే దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా ఇటుక పరిశ్రమ ప్రస్తుతం నష్టాల బాటలో కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇటుక తయారీ గిట్టుబాటు కాని తరుణంలో గురువారం కురిసిన వర్షం మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారిందని వాపోతున్నారు.

తారాస్థాయికి ఎన్నికల ప్రచారం

- ముమ్మరంగా తిరుగుతున్న పార్టీల అభ్యర్థులు
- కొనసాగుతున్న చేరికలు..
- మరోవైపు పంపిణీలు

మార్టూరు, ద్రోణాదులలో ఏలూరి సాంబశివరావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి జవహర్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రచారం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఓట్లు కోసం వివిధ రూపాల్లో ప్రచారాలు సాగిస్తున్నారు. మరోవైపు పార్టీల్లో ఇంకా చేరికలు కొనసాగుతున్నాయి. సమీకరణల్లో మార్పు కోసం అభ్యర్థులు అన్ని కోణాల్లోనూ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రచారం మరో రెండు రోజుల్లో ముగియనున్నందున అందరూ క్షణం తీరిక లేకుండా తిరుగుతున్నారు. ఇంటింటికీ కొందరు తిరుగుతుంటే.. సమయం చాలదనే భావనలో కొందరు రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. మేనిఫెస్టోలను ప్రజల్లోకి బలంగా తీసుకొని పోయే యత్నం చేస్తున్నారు. స్థానికంగా ఉండే సమస్యలు ప్రస్తావనకు వస్తున్నాయి. అధికారంలోకి రాగానే వాటిని పరిష్కారం చేస్తామని హామీలు ఇస్తున్నారు. ఆఖరు ఘట్టంలో అభ్యర్థులు ముమ్మర ప్రచారంలో మునిగారు. మరోవైపు ప్రలోభాలూ నడుస్తున్నాయి. పోస్టల్‌బ్యాలెట్ ఓటింగూ ముగిసింది. ఇప్పటికే ఒంగోలు నియోజకవర్గంలో ఇరుపార్టీల అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు పంచేశారు. తెలుగుదేశం, వైసిపి, ఇండియా వేదిక తరుపున పోటీలో ఉన్న కాంగ్రెసు అభ్యర్థులు ప్రచారంలో ఉన్నారు. నువ్వా, నేనా అన్నట్లుగా ఉన్న నియోజకవర్గాల్లో ఉత్కంఠగా ఉంది. ప్రచారం కన్నా ఇతర అంశాలపైనే కేంద్రీకరించారు. అసమ్మతి నేతలను దారికి తెచ్చుకునేందుకు అన్ని విధాలుగా ప్రలోభాలు చేస్తున్నారు. రాత్రుల సమయాల్లో అన్నీ వ్యూహాత్మక కార్యక్రమాలే నడుస్తున్నాయి. గురువారం నాడు అభ్యర్థులు గ్రామాల్లో విస్తృత ప్రచారం సాగించారు. ఎంపీ మాగుంట తాళ్లూరు మండలంలో పర్యటించారు. మంత్రులు ఆది మూలపు సురేష్, మేరుగ నాగార్జున నియోజకవర్గాల్లో ప్రచా రంలో ఉన్నారు. అద్దంకి, పర్చూరు ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు సమక్షంలో ఆయా నియోజకవర్గాల్లో పలు గ్రామాల నుంచి వైసిపి నుంచి తెలుగుదేశంలోకి చేరికలు నడిచాయి. ఏలూరి సాంబశివరావు ద్రోణాదుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దారిన వెళ్లే ▶ 2లో

కనిగిరిలో ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్, వామపక్ష నేతల ప్రచారం

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

మరో 3 రోజులు
అప్రమత్తంగా వ్యవహరించండి

- ప్రలోభాలపై ప్రత్యేక నిఘా
- కలెక్టర్ దినేష్‌కుమార్

ఆదరించి..గెలిపిస్తే..
అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

వైసిపి దర్శి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

తనను ఆదరిస్తే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి మండలం, లంకోజినపల్లి పంచాయతీలోని లూధగిరి కాలనీ, దొనకొండ మండలం భూమనపల్లి ఇండ్లచెరువు, పి.వెంకటాపురం గ్రామాలలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి శివప్రసాద్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే వైసిపి మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. ప్రతి ఇంటికీ ఏదో పథకం అందిందని, ▶ 2లో

ప్రచారంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

నందిని, వెంకాయమ్మలకు గజమాలతో సత్కారం

పోలీసు వలయంలో కటారిపాలెం

- ఇళ్లలో పోలీసు సోదాలు
- రూ.22.95 లక్షల నగదు స్వాధీనం
- డీఎస్పీపై ఆమంచి ఫిర్యాదు

పట్టుబడ్డ నగదును లెక్కిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం గ్రామ పంచాయతీ, కటారివారిపాలెం గ్రామం గురువారం పోలీసు వలయంలోకి వెళ్లింది. ఉదయం 10.30 నిమిషాలకు చీరాల సబ్ డివిజన్ పోలీస్ యంత్రాగం మొత్తం కటారిపాలెంకు చేరుకుంది. గంట వ్యవధిలో సాయుధ బలగాలు 200 మంది రెండు బస్సుల్లో చేరుకున్నారు. ఒక్కసారిగా అంత మంది పోలీసులను చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. అందిన సమాచారం మేరకు.. మండలంలో అత్యంత సమస్యాత్మకమైన ప్రాంతాలలో కటారిపాలెం గ్రామం ఒకటిగా ఉంది. ఈ గ్రామంలో పెద్దఎత్తున నగదు, మద్యం ఉంచినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కటారిపాలెంలో చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి తనిఖీలు చేపట్టారు. దీంతో ఆ గ్రామ పెద్దలు ఆందోళనకు దిగారు. ఒక్కసారిగా పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసులు అద్దంకి, పర్చూరు నుండి సాయుధ బలగాలను రప్పించారు. గ్రామం నలుదిక్కులా పోలీస్ పహారా ఉంచారు. ఇదే సమయంలో పామంచి నరసింహారావు అనే వ్యక్తి ఇంటిలో ఉన్న రూ.22.95 లక్షల నగదును ద్విచక్ర వాహనంపై గ్రామ శివారులోకి తీసుకెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు. ఆ డబ్బులు పొలం అమ్మగా వచ్చిన డబ్బులు అని బాధితుడు చెబుతున్నాడు. అందుకు తగిన ఆధారాలను చూపించాలని అధికారులు చెప్పారు. అప్పటి వరకు ట్రెజరీకి జమ చేసేందుకు స్క్వాడ్ ఆఫీసర్ రాజవర్ధన్‌కు నగదును అప్పగించారు. కటారిపాలెంలో అలజడి విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి ▶ 2లో

కటారిపాలెంలో ఉన్న పోలీసు బలగాలు

తారాస్థాయికి ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

వాహనాల్లోని ప్రజలను ఆయన పలుకరించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కొరిశపాడు, సంతమాగులూరు మండలాల్లో పర్యటించారు. వారి కుటుంబీకులు ప్రచారంలో ఉన్నారు. దర్శి వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి దొనకొండ మండలంలో ప్రచారం నిర్వహించారు. ఒంగోలు తెలుగుదేశం అభ్యర్థి దామచర్ల జనార్దన్ గుండాయపాలెం, దేవరంపాడు, ఉలిచి, కరవది తదితర గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. వైసిపి అభ్యర్థి, మాజీ మంత్రి బాలినేని పట్టణంలోని మంగమూరు రోడ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. కొండపి తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ వీరాంజనేయస్వామి, దామచర్ల సత్య నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పశ్చిమ ప్రాంతంలో అభ్యర్థులు అందరూ ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా ఉన్నారు. మార్కాపురం వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు నియోజకవర్గంలో ప్రచారంలో ఉన్నారు. వైపాలెం తెలుగుదేశం అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రచారంలో ముందున్నారు. ఆయన గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రచారం తారాస్థాయికి చేరింది. గ్రామాల్లో ఎన్నికల వేడి తీవ్రమైంది. పలుచోట్ల ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తుతాయని భావించి పోలీసులు నిఘా పెంచారు. ఒంగోలులో అదనపు బలగాలను మోహరించారు. అభ్యర్థులు యథేచ్ఛగా డబ్బులు పంచుతున్నా ఎక్కడా పోలీసులు పట్టుకున్న దాఖలాల్లేవు. పూర్తిగా వదిలేశారనే విమర్శలు వస్తున్నాయి. మరో వైపు ఈ మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు.

అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు

(మొదటిపేజీ తరువాయి)

పథకాలు పొందిన లబ్ధిదారులందరూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామాలలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పెన్షన్ల పంపిణీకి టిడిపి అడ్డుపడిందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఉండాలన్నా, పెన్షన్లు ఒకటో తారీకునే అందాలన్నా మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. తమ కుటుంబం 20 సంవత్సరాలుగా దర్శి నియోజకవర్గానికి అన్ని విధాలుగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. తన తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డి, తాను ఎమ్మెల్యేగా దర్శి నియోజకవర్గానికి అనేక సేవలందించామన్నారు. పదవి ఉన్నా లేకపోయినా దర్శి నియోజకవర్గ ప్రజల కోసమే పని చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లంకోజనపల్లి సర్పంచి కొరివి చిన్నకోటయ్య, వైస్ ఎంపిపి కొరివి మునలయ్య, ఎంపిపి ఉషా, మురళి, మాజీ కన్వీనర్ కాకల కష్టారెడ్డి, మాజీ జడ్‌పిటిసి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచి విప్పర్ల వెంకటేశ్వర్లు, ఇండ్లచెరువు సర్పంచి, ఐలూరు మాజీ సర్పంచులు పాతకోట కోటిరెడ్డి, మాజీ ఎంపిటిసీలు తమ్మినేని సుబ్బారెడ్డి, విప్పర్ల సుబ్బయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెం గ్రామానికి చెందిన 40 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వారికి కండువాలు కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంటింటి ప్రచారం

తాళ్లూరు మండలం విఠలాపురం పంచాయతీలో జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందిని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో బూచేపల్లి వెంకాయమ్మ, నందినిని గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ అంకమ్మరావు అన్నారు. గురువారం పెద్దదోర్నాల పట్టణంలో సిఆర్‌పిఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని అన్నారు. పోలీసులు భద్రత కల్పిస్తారనే ఆలోచన ప్రజల్లో కల్పించే ఉద్దేశంతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలకు అంతరాయం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అందరూ ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కావవద్దని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాల పహారా పెంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్, సిఆర్‌పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

పోలీసు వలయంలో కటారిపాలెం

(మొదటిపేజీ తరువాయి)

కృష్ణమోహన్ ఆ గ్రామానికి చేరుకొని గ్రామ పెద్దలతో మాట్లాడారు. అక్కడ ఉన్న పోలీస్ అధికారులతో మాట్లాడుతూ బేతపూడి ప్రసాద్ అనే వ్యక్తి డిఎస్పీ కాదని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం ఫాలోవర్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికలలో ఇక్కడే సిఐగా పని చేశారని చెప్పుకొచ్చారు. సంఘటనా స్థలం నుండి నేరుగా బాపట్ల ఎస్పీ వకుల్‌జిందాల్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇంటింటి సోదాలు పూర్తయ్యాకే పోలీస్ అధికార యంత్రాంగం అక్కడి నుండి కదిలేలా ఉంది.

చీరాల డిఎస్పీ బేతపూడి ప్రసాద్‌పై ఫిర్యాదు

బేతపూడి ప్రసాద్ చీరాలలో డిఎస్పీగా వ్యవహరించకుండా కరణం బలరాంకు ప్రధాన అనుచరుడిగా, తొత్తుగా వ్యవహరిస్తూ తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, ఒంటెద్దు పోకడతో ఒక పార్టీకి కార్యకర్తగా వ్యవహరిస్తున్న డిఎస్పీ ప్రసాద్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల పరిశీలకుడిని కోరారు. ఆమంచి కృష్ణమోహన్ బాపట్ల వెళ్లి లిఖిత పూర్వకంగా ఎన్నికల పరిశీలకులు పరిమిక్‌సింగ్‌కు, పోలీస్ పరిశీలకులు అయ్యప్పన్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎన్నికల పరిశీలకులు.. విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఆమంచి కృష్ణమోహన్‌కు హామీ ఇచ్చారు. కేంద్ర ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్నికల అధికారికి కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమంచి మీడియా సమావేశంలో చెప్పారు. చీరాలలో కరణం బలరాం ప్రధాన అనుచరుడు ప్రసాద్ కారణంగా ఏ ఒక్క వ్యక్తి నష్టపోయినా ప్రజలు తిరగబడతారని, ప్రసాద్ కారణంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పారు.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి
కోర్టు :: ఒంగోలులో

I.A No. 32/2022
O.S No. 261/2020

Between
తెలగనేని వంశీకృష్ణ ....పిటిషనరు
And
నారా అజయ్ మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

To
2.నారా పావని @ కట్టా పావని W/o లేట్ నారా అజయ్ వయస్సు 28 సం, గృహిణి D/o కట్టా ఆంజనేయులు, D.No. 10-1, అమ్మనబ్రోలు పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.
3. నారా గణేష్ S/o లేట్ నారా అజయ్, వయస్సు 6 సం, మైనర్ రిప్రజెంటెడ్ బై మదర్ నారా పావని C/o కట్టా ఆంజనేయులు D.No. 10-1, అమ్మనబ్రోలు పోస్ట్ ,నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా
4. నారా అక్షయ D/o లేట్ నారా అజయ్ వయస్సు 4 సం, మైనర్ రిప్రజెంటెడ్ బై మదర్ నారా పావని,C/o కట్టా ఆంజనేయులు, -D.No. 10-1, అమ్మనబ్రోలు పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.
5. నారా హనుమాయమ్మ w/o నాగేశ్వరరావు, వయస్సు 50 సం,గృహిణి D.No. 1-45, బొడ్డురాయి సెంటర్, గడియపూడి కాలనీ మద్దిపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పిటిషనరు తనకు రావలసిన బకాయి వసూలు కొరకై పైన కనపరచిన దావాను 1 వ రెస్పాండెంట్ పై వేయగా సదరు దావా పెండింగు సమయం లో 1 వ రెస్పాండెంట్ చనిపోయినందున అతని వారసులుగా పైన కనపరచిన రెస్పాండెంట్లు 2 నుండి 5 వారలను చేర్చుటకు పైన కనపరచిన పిటిషన్ వేసి సదరు పిటిషన్ లో రెస్పాండెంట్లు గా ఉన్న మీకు నోటీసులు పలుమార్లు పంపినను జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు తేది 03-07-2024 ది కి పేపరు ప్రకటన ద్వారా మీ నోటీసుల కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే. 03-07-2024 దిన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పై పిటిషన్ మరియు కేసు విషయమై మీ ఆక్షేపణలు ఉన్నయెడల తెలియ జేసుకొనగలరు. లేనియెడల కోర్టువారు పై పిటిషన్ మరియు కేసును మీ పరోక్షములో విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది..

వాయిదా తేది- 03.07.2024
ఉదయం 10.30 గంటలకు.

ఇట్లు
వెరిగినేని నరసింహారావు.
జాజుల మాధురి
కొమ్మాలపాటి ప్రమీలారాణి
ఎం.ఎస్ .ఎస్ ప్రసాదు
పిటిషనరు తరపు న్యాయవాదులు, ఒంగోలు
Cell: 9440077226.

ప్రకటన
మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No : 267/2017

బిట్వీన్:
గుంజి అలియాస్ యనమల సంధ్య మరియొకరు.
...... వాదులు
V/S
గుంజి అంజయ్య వగైరాలు ......ప్రతివాదులు

To
1,గుంజి అంజయ్య తండ్రి లేటు కోటయ్య, ఇందిరానగర్, అద్దంకి గ్రామం, పోస్టు, మండలం, బాపట్ల జిల్లా (1వ ప్రతివాది)

పై నంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను జారీకానందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమను జారీ చేయమని ఆర్డర్ వేసినారు. కావున మీరు వాయిదా రోజు తేది :05-07-2024 న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి ఇట్లు
08-05-24 పంచాగ్నుల రమేష్
అడ్వకేట్,
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.163/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.G.ANJANI AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.5:
MR.MANDAVA VENKATA KRISHNA RAO, S/O. M.RAMAIAH, W/AS. SEC.GR. TEACHER, M.P.P.SCHOOL, PONNALURU (P&M), PRAKASAM DIST. R/O. D.NO. 3-54, PONNALURU (P&M), PRAKASAM DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.5 of you and 4 others for recovery of Rs.1,17,031/- (Rupees ONE LAKH SEVENTEEN THOUSAND AND THIRTY ONE ONLY) and the same is posted to 16-05-2024 for the appearance of you i.e., Opponent No.5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

FORMAT -C-1

(FOR POLITICAL PARTIES TO PUBLISH IN THE NEWSPAPERS, SOCIAL MEDIA PLATFORMS & WEBSITE OF THE PARTY)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedent could not be selected as candidates

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011.

Name and Address of Candidate : **INDIAN NATIONAL CONGRESS**
Name of the Political Party : **ASSEMBLY ELECTIONS 2024**
Name of State/UT : **ANDHRA PRADESH**
1.Name of the Constituency: **102-YERRAGONDAPALEM (SC)**
Name of the Candidate : **SMT. AJITHA RAO BUDHALA**

Sl.No			
1	**Criminal antededencts**		
	a.	Nature of the offences	1.CC/230/2018 before Addl. Judicial First-Class Magistrate, Markapur. 2.Criminal RC/37/2023-Challenging ssue of summons of the lower court as A4 vide Criminal RC/37/2023 has been filed before Hon'ble Andhra Pradesh High Court and the same is pending before the Hon'ble Court.
	b.	Case no.	FIR No. 130/2017 u/S.509, 323 and 506 t/w 34 IPC, P.S Yerragondapalem, Andhra Pradesh
	c.	Name of the Court	1.CC/230/2018 before Addl. Judicial First-Class Magistrate, Markapur. 2.Criminal RC/37/2023-Challenging issue of summons of the lower court as A4 vide Criminal RC/37/2023 has been filed before Hon'ble Andhra Pradesh High Court and the same is pending before the Hon'ble Court.
	d.	Whether charges have been Framed or not (Yes/No)	No

Sd./- **SMT. AJITHA RAO BUDHALA**
102-YERRAGONDAPALEM (SC) ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

ప్రజాశక్తి 3
శుక్రవారం 10 మే 2024

వైసిపిని ఆదరించండి : బాలినేని

రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్న వైసిపిని ఆదర్శించాలని వైసిపి ఒంగోలు నియోజక వర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 32,33,34,35 డివిజన్లలో గురువారం పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా వారి ఇళ్ల వద్దకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. అవినీతి, దళారి వ్యవస్థ లేకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగాలంటే తిరిగి ఆయన్ని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు తనకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనను ఆదరిస్తే నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత, 34వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, 32వ డివిజన్ వైసిపి అధ్యక్షుడు కోసూరి శేఖర్, 34వ డివిజన్ అధ్యక్షుడు తోటపల్లి సోమశేఖర్, మహిళా నాయకురాలు కోసూరి రాధ తదితరులు పాల్గొన్నారు.

25వ డివిజన్‌లో....

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, ఒంగోలు నగర డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి 25వ డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. అందరికీ అందుబాటులో ఉండే బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా బాలినేని శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : గొట్టిపాటి

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టిడిపి దర్శి నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. తాళ్లూరు మండలం చింతలపాలెం, బొద్ధికూరపాడు, వెలుగు వారిపాలెం, రెడ్డిసాగర్, అయ్యల పాలెం, నాగంబొట్లపాలెం, తూర్పు గంగవరం, మాధవరం, కొత్తపాలెం, తాళ్లూరు గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే గ్రామాలలో సమస్యలు తీరుతాయన్నారు. తాగునీరు, సాగునీరుతోపాటు రోడ్లు, డ్రైనేజీలు, ప్రతి ఇంటికి కుళాయి కుళాయి కనెక్షన్ ఇస్తామని చంద్రబాబునాయుడు హామీ వచ్చినట్లు తెలిపారు. వైసిపి భూ టైలింగ్ చట్టాన్ని రద్దు చేస్తారని తెలిపారు. ప్రజలందరికీ సమన్యాయం జరగాలంటే ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, నాయకులు సూరారెడ్డి శాగం కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చందన, సర్పంచి చాట్ల నాగమణి, ఇడమగంటి శ్రీనివాస్‌రెడ్డి, మానం రమేష్, మేడం వెంకటేశ్వర్‌రెడ్డి, రాచకొండ వెంకట్రావు,బడే, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ముండ్లమూరు మండలం తమ్మలూరుకి చెందిన పలువురు టిడిపిలో చేరారు. అదేవిధంగా కురిచేడు మండలం ఆవులమంద పంచాయతీలో పరిధిలోని ప్రతిజ్ఞపురం చెందిన పలువురు టిడిపిలో చేరారు. వారికి గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త కడియాల లలిత సాగర్ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆదరిస్తే... అభివృద్ధి చేస్తా : మేరుగ

నాగులుప్పలపాడు : సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి. వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని ఉప్పుగుండూరు, చదలవాడ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమం అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నలమలపు కష్ణారెడ్డి, పి.శ్రీమ న్నారాయణ, మాదాసు రాంబాబు, యు.శ్రీనివాస్ర పసాదు, పేరాల చెన్నకేశవులు, కె.విజయకుమార్ మద్దిసాని నాగేశ్వరావు, కొంజేటి వెంకట సురేష్ బాబు, ఎంపిటిసిలు మున్నంగి వెంకట్రావు, అనురాధ ,దేవరకొండ వెంకటేశ్వర్లు,కె.సురేష్ ,వజ్రం బాబు పాల్గొన్నారు.

దద్దాలకు మద్దతుగా ప్రచారం

పామూరు : వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు మద్దతుగా వైసిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపిపి గంగసాని లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడివెంకట సుజాత ఆధ్వర్యంలో కాపు వీధి, కనిగిరి రోడ్డు, భగత్ సింగ్ రోడ్, నెల్లూరు రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి , పామూరు వైస్ ప్రెసిడెంట్ యాదాల వెంకట సాయి కిరణ్ , చాంద్ బాషా, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కు మద్దతుగా ఆయన సోదరీమణులు వరలక్ష్మి, పుష్ప, శ్రీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని రేగులచెలక, సిఎస్‌పురం టౌన్‌లో స్థానిక వైసిపి నాయకులతో కలిసి గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్, వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దద్దాల వరలక్ష్మి, పుష్ప, వరకుమారి, పుల్లమ్మ, శ్రీదేవి, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్‌ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, మల్లికార్జునరెడ్డి, నారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

కదిరిని కలిసిన వైసిపి నాయకులు

కదిరి బాబూరావుతో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-సిఎస్.పురం

మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకుడు కదిరి బాబూరావును పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి ముఖ్య నాయకులు శీలంవారిపల్లెలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో వైసిపి అభ్యర్థులకు పోలింగ్ కేంద్రాల వారిగా వచ్చే ఓట్లు, మెజారిటీ గురించి చర్చించారు. ఈ సందర్భంగా కదిరి బాబూరావు మాట్లాడుతూ గ్రామాలలో అన్నివర్గాల ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై నమ్మకంతో వైసిపి మద్ధతుగా ఉన్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వైసిపి గెలుపు ఆవశ్యకత గురంచి వివరించాలన్నారు. పోలింగ్ ఏజంట్ల నియామకం, ఓటింగ్ ప్రక్రియలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, కెవి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైసిపి ఎన్నికల ఇన్‌ఛార్జి పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ఇరగని చలపతిరావు, కుక్కల తిరపతయ్య, గోను చంద్రశేఖరరెడ్డి, చోడా రవిచంద్రారెడ్డి, జి.రంగారెడ్డి, మునగల నారాయణరెడ్డి, రమణారెడ్డి, ఎన్.నారాయణ, పులిశేఖర్, పద్మనాభం పాల్గొన్నారు.

కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి : పోతుల

మాట్లాడుతున్న పోతుల రామారావు

ప్రజాశక్తి-మద్దిపాడు

నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయ్ కుమార్‌ను గెలిపించాలని టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై తగు సూచనలు చేశారు. ప్రతి ఓటు కీలకమని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మాజీ సర్పంచులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, అన్నమనేని సుబ్బారావు, మండవ వెంకటస్వామి, సీతారాంపురం సర్పంచి మండవ శివానందరావు, దాసరి రమేష్, పాటిబండ్ల అజయ్ బాబు, చింతల శ్రీనివాసరావు, సుద్దపల్లి అనిల్, కావూరి విజయ రాజు, నల్లూరి రామచంద్రయ్య, కొప్పోలు అంకమ్మరావు, ు తదితరులు పాల్గొన్నారు

టంగుటూరు : మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. అందులో భాగంగా పలువురు నాయకులు పోతుల రామారావును కలిసి అభినందనలు తెలిపారు. పోతుల రామారావును కలిసిన వారిలో పోలినేని వెంకటేశన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, పోతుల నరసింహారావు, పోతుల కష్ణారావు, కసుకుర్తి శ్రీధర్, చిడిపోతు కోటేశ్వరరావు, చిడిపోతు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని ముద్దపాడు, పెదఇర్లపాడు పంచాయతీల్లోని వాలంటీర్లు రాజీనామా చేశారు. ముద్దపాడులో మూలే కృష్ణవేణి రాజీనామా చేశారు. ఈ పంచాయతీలో మొత్తం 7 మంది వాలంటీర్లు ఉండగా అందరూ రాజీనామా చేశారు. పెదఇర్లపాడులో ఇ.మాల్యాద్రి, లెక్కల భాస్కర్‌రెడ్డి, పిల్లి ఆదిరెడ్డి రాజీనామా చేశారు. ఇర్లపాడు పంచాయతీలో మొత్తం 15 మంది రాజీనామా చేశారు

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

వేసని దష్ట్యా గ్రామాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపిపి నలమలపు అంజమ్మ అధికారులకు సూచించారు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి తీర్మానాలు చేయకుండా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మౌలిక సదుపాయలపై చర్చించినట్లు ఎంపిపి తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి యాదాల రత్నభారతి, ఎంపిడిఒ మహాలక్ష్మి, ఇఒపిఆర్ కుమారి,సర్పంచులు, ఎంపిటిసిలు , పంచాయతీ కార్యదర్శులు,అధికారులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ప్రజాశక్తి-పిసిపల్లి

వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ ఎవి.సుబ్బారావు తెలిపారు. ఎంపిపి అత్యాల జఫన్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ తాగునీటి సమస్య, అత్యవసర సేవల పరిధిలోనికి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఎంపిటిసిలు భూమిరెడ్డి కొండారెడ్డి, మైలా రవణమ్మ, కో ఆప్షన్‌మెంబర్ కరీం, ఎఇలు తిరుపాలయ్య, పశువైద్యుడు డాక్టర్ పేరయ్య, ఎపిఒ సుబ్బారావు, ఎపిఎం సత్యానందం, ట్రాన్స్‌కో ఎఇ రాజేష్, ఫారెస్టు గార్డ్ సునీల్, పాల్గొన్నారు.

మద్యం కోసం.. బారులు

పిసిపల్లి : మద్యం కోసం మండుటెండను సైతం లెక్క చేయకుండా మందు బాబులు దుకాణాల వద్ద బారులు తీరారు. ఒక్కొక్క షాపులో రోజుకు రూ.1లక్ష మేర అమ్మకాలు జరపాలని, ఒక మనిషికి మూడు బాటిల్స్ మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. రాజకీయ పార్టీలకు గతంలో మాదిరిగా విచ్చలవిడిగా మందు దొరకకపోవడంతో మందు బాబులకు మద్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారు. దీంతో మందుబాబులు మద్యం కోసం దుకాల వద్ద బారులు తీరారు. మధ్యాహ్నం 12 గంటలకే ప్రభుత్వం నిర్ణయించిన టార్గెట్ పూర్తి కావడంతో మద్యం దొరక్క కొందరు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

చంద్రబాబును నమ్మి పోసపోవద్దు

సిఎస్ పురంరూరల్ : చంద్రబాబు నాయుడు అబద్దపు హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కెబిఆర్ కళాశాలల కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి తెలిపారు. మండల పరిధిలోని నల్లమడుగుల ఎస్‌సి కాలనీ వాసులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం టిడిపిలో చేరిన పలువురు ఎస్‌టి కుటుంబాల వారు తిరిగి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేకూరినట్లు చెప్పారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే పేదలందరూ ఆర్థికాభివద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, షేక్ బుజ్జి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, చోడా రవిచంద్రారెడ్డి, రాధాకష్ణారెడ్డి, ముదుమాల నారాయణరెడ్డి,అంథోని పాల్గొన్నారు.

సార్వత్రిక సమరం

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి అన్వర్

కాంగ్రెస్ పాలనలోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - మార్కాపురం

కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ పేర్కొన్నారు. పట్టణంలో ఆయన గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. వివిధ వార్డుల్లో పర్యటించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. గత పదేళ్ళగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ గెలవాలని కోరారు. కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. కరువు ప్రాంతంగా ప్రకటింపజేసి ప్రత్యేక నిధులు సాధిస్తామని చెప్పారు. ఎంఎల్ఎగా తనను, ఒంగోలు ఎంపిగా ఈదా సుధాకరరెడ్డిని గెలిపించాలని కోరారు.

సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు

ఇండియా కూటమిదే విజయం

ప్రజాశక్తి - రేపల్లె

ఒకరు నవరత్నాలు, మరోకరు సూపర్ సిక్స్ అంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని ఇండియా వేదిక కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపిని ఓడించడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి రక్షణ సాధ్యమవుతుందని అన్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు ఇండియా వేదిక ద్వారానే గాడిన పడుతుందని అన్నారు. బీజేపీకి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతుగా ఉన్న టిడిపి, జనసేన, వైసిపిని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. దేశంలో అరాచక పాలన సాగిస్తున్న మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే నియంతృత్వం రాజ్యమేలుతుందని అన్నారు. బిజెపి, ఎన్‌డిఎ కూటమిని వ్యతిరేకించాలని కోరారు. కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే మతోన్మాదం పేట్రేగుతుందని, రాజ్యాంగాన్నే మర్చేస్తారని ఆరోపించారు. మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి ఈపాటికే ప్రకటించిందని అన్నారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు.

వైసిపిలో చేరినవాళ్లతో అన్నా రాంబాబు

రాంబాబు సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - మార్కాపురం

వైసిపి విజయం కోసం తామంతా పనిచేస్తామని టిడికికి చెందిన పలువురు యువకులు పేర్కొన్నారు. జగన్నాధపురం గ్రామానికి చెందిన యువకులు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో గురువారం వైసిపిలో చేరారు. వచ్చే ఎన్నికల్లో సీఎంగా జగన్మోహన్‌రెడ్డి ఉండాలని, మార్కాపురం ఎంఎల్ఎగా అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుపుకు తాము పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - వేమూరు

పాస్టర్ల ఆత్మీయ సమావేశం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ వైఎస్ఆర్ సోదరి విమలారెడ్డి హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. సంఘసభ్యులు వైసిపి గెలుపుకు ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఆమె కోరారు. రాష్ట్రవృద్ధి, సంక్షేమం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అశోక్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి జెండా మరోసారి ఎగురుతుందనే ఆశ భావం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలంతా వైసిపివైపే ఉన్నారని పేర్కొన్నారు. రానున్న

చర్చిలో ప్రార్థన నిర్వహిస్తున్న అశోక్ బాబు

ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అశోక్ బాబు సతీమణి వరలక్ష్మి, నందిగం సురేష్ సతీమణి బేబీలతా, వివిధ చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

గుండ్రెడ్డి శివ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - బాపట్ల

వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కోన రఘుపతిని వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరిన సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, యాజలి గ్రామ మాజీ సర్పంచి, ప్రముఖ పారిశ్రామికవేత్త గుండ్రెడ్డి శివ పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి గజమాల సమర్పించిన గుండ్రెడ్డి శివ విలేకరులతో మాట్లాడారు. టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ నాయకత్వంలోనే బాపట్ల అభివృద్ధి చెందుతుందని అన్నారు. చంద్రబాబు

బాపట్లలో గుండ్రెడ్డి శివ ర్యాలీ

ప్రకటించిన మేనిఫెస్టోతోపాటు స్థానిక సమస్యలపై టిడిపి అభ్యర్థి నరేంద్ర వర్మ ప్రతిపాదించిన స్థానిక అంశాలు పరిష్కారంతో బాపట్ల అభివృద్ధి అవుతుందని అన్నారు. టిడిపి అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. బాపట్ల కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీతో ట్రాఫిక్‌కు కొంత అంతరాయం ఏర్పడింది.

ఆనందబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు, కొల్లూరు మండలాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నక్క ఆనందబాబు సమక్షంలో టిడిపిలో గురువారం చేరారు. వీరికి ఆయన టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి లేదని పేర్కొన్నారు. రాష్ట్ర పరిస్థితులు అధ్వన్నంగా మారిన దృష్ట్యా రానున్న ఎన్నికల్లో టిడిపిలో పని చేయాలని నిర్ణయించుకుని టిడిపిలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో చంద్రబాబును గెలిపించు కునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని

పలువురిని టిడిపిలోకి ఆహ్వానించిన ఆనందబాబు

కోరారు. వైసిపిని వీడి టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు.

విభజన హామీల మాటేమిటి : జెవివి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర విభజన జరిగి దశాబ్ద కాలం పూర్తయినా విభజన హామీలు అమలు జరగలేదని, ఆ హామీల మాటేమిటని జెవివి జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు ప్రశ్నించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో జెవివి ఆధ్వర్యంలో పీపుల్స్ మ్యానిఫెస్టో రాజకీయ పార్టీలను జెవివి కోరుతుందనే అంశంపై జెవివి ప్రచురించిన పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలోనే విభజన హామీలు నెరవేర్చలేదని అన్నారు. చట్టం చెబుతున్నప్పటికీ ఏ హామీ పూర్తిస్థాయిలో అమలు జరగలేదన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం, 9కేంద్ర విద్యా సంస్థల ఏర్పాటు, వెనుక బడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు వంటి కీలకమైన హామీలతో పాటు చట్టంలో ప్రతిపాదించిన వివిధ అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. గడువు ముగిసే సమయం దగ్గర పడుతుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలుగా మారిన చట్టబద్ధ హామీల సాధన అమలుపై తక్షణమే సమీక్ష జరగాల్సిన అవసరం ఉందన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

హైదరాబాదులో పదుల సంఖ్యలో పరిశోధన సంస్థలుండగా, నవ్యాంధ్రకు ఒక్కటి కూడా మంజూరు కాలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలకమైన ఈ ఎజెండాపై రాజకీయ పార్టీలు తమ కార్యాచరణ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, జెవివి సీనియర్ సభ్యులు నూతలపాటి కోటేశ్వరరావు, జెవివి కర్లపాలెం మండల అధ్యక్షులు ఎన్ కళాధర్, బాపట్ల పట్టణ అధ్యక్షులు జి కోటిలింగాచారి, ఐద్వా జిల్లా నాయకురాలు టి సుభాషిని పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నరేంద్రవర్మ

టిడిపితోనే ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని చింతాయపాలెం, గణపవరం గ్రామాల్లో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో తనను ఎంఎల్ఎగా, తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను బాపట్ల ఎంపిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి తెన్నేటి శిరీష, జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు

కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్యానికి రక్షణ

ప్రజాశక్తి - వేమూరు

రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ అధికారానికి వస్తేనే ప్రజాస్వామ్యానికి రక్షణ ఉంటుందని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి బురగా సుబ్బారావు పేర్కొన్నారు. వేమూరు, కొల్లూరు మండలాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. వెల్లబాడు, కొల్లూరు మండలంలోని లంక గ్రామాల్లో ప్రచారం చేశారు. రాష్ట్రంలో రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా వంటి అంశాలను సాధించడంతోపాటు ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తాడికొండ వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు, సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, బొనిగల సుబ్బారావు, వేములపల్లి వెంకటరామయ్య, జి నాగరాజు, సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాంబాబుకు మేనిఫెస్టో అందజేస్తున్న ఐవైఎం యూత్

అభ్యర్థులకు ఐవైఎం యూత్ ప్రతిపాదన

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

ఐవైఎం యూత్ మేనిఫెస్టోను వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు, ఎన్‌డిఎ కూటమి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఇండియా వేదిక కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి సయ్యద్ జావీద్ అన్వర్‌ను కలిసి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఐవైఎం యూత్ రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్ మాట్లాడుతూ యువత సాధికారత, ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధి, మద్యపాన నిషేధం, నిరుద్యోగం పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఐవైఎం జిల్లా బాధ్యులు తలహా, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు అయూబ్ ఖాన్, పట్టణ కార్యదర్శి రసూల్ పాల్గొన్నారు.

సార్వత్రిక సమరం

అది భూ భక్షణ చట్టం : స్వామి

ప్రజాశక్తి-కొండపి

వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం భూ రక్షణ చట్టం కాదని, ప్రజల ఆస్తుల భక్షణ చట్టమని టిడిపి కూటమి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మండల పరిధిలోని కె.ఉప్పలపాడు, చినవెంకన్నపాలెం, వెన్నూరు, కట్టుబడిపాలెం, చోడవరం, ముప్పవరం, గోగినేనివారిపాలెం, మిట్టపాలెం, పెరిదేపి, కొండపి, కట్టావారిపాలెం, నేతివారిపాలెం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో ప్రత్యేక చట్టాన్ని తెస్తున్నట్లు తెలిపారు. ఆ చట్టం అమలైతే భూములపై హక్కు యజమానులకు హక్కులు లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం నియమించిన అధికార చేతిలో ఉంటుందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం రద్దుకు రెండో చట్టం చేస్తాడని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నా, పెట్టుబడులు తీసుకురావాలన్నా, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయాలన్న, రైల్వే జోన్ సాధించాలన్నా అది టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండపనేని అచ్యుత్‌కుమార్, ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు, నాయకులు బత్తుల నారాయణస్వామి, గుండపనేని రామూర్తినాయుడు, పోటు శ్రీను, దామా మురళి, దామా శ్రీహరి, పోతినేని ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

టిడిపిలో చేరిక

మండల పరిధిలోని కె.ఉప్పాలపాడు గ్రామానికి చెందిన వైసిపి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దవులూరి జ్యోషిగౌతమ్, వారి కుటుంబ సభ్యులు టిడిపిలో చేరారు. టిడిపి కూటమి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండపునేని అచ్యుత్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగరాయకొండ : టిడిపితోనే దళితులకు అండ అని టిడిపి కూటమి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. టంగుటూరు గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ కాలనీ, రాయవారి పాలెం, జరుగుమల్లి మండలంలోని ఎట్టిమాలపల్లి గ్రామాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అంబేద్కర్ పేరుతో ఏర్పాటు చేసిన విదేశీ విద్యా పథకం పేరు తొలగించినట్లు తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆ పథకానికి అంబేద్కర్ పేరును కొనసాగిస్తామని తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టి, బీసీలకు 50 సంవత్సరాలకే పింఛను అందిస్తామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల నాయకులు కామని విజయ్‌కుమార్, చదలవాడ చంద్రశేఖర్, బెల్లం జయంతిబాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, జరుగుమల్లి మండల నాయకులు పోటు పెదబాబు, పోకూరి రవీంద్ర, దగ్గుపాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

కొండపి నియోజక అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌రావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్‌పార్టీ కొండపి నియోజక వర్గ అభ్యర్థి పసుమర్తి సుధాకర్ తెలిపారు. టంగుటూరు, జరుగుమల్లి మండలాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని వివరించారు. కొండపి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగినంత అభివద్ధి టిడిపి, వైసిపి హయాంలో జరగలేదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌ను రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీ, సిపిఎం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : ఇండియా వేదిక బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడీ శీలం, సంతనూతలపాడు నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజును గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని పి. నాయుడుపాలెం, కెవి.పాలెం, పాటిమీదపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండియా వేదిక సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజు ,సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి,టిడిపిలు కేంద్రంలోని బిజెపికి వత్తాసు పలుకుతున్నాయన్నారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు బెజవాడ శ్రీను, టి. రామారావు, పొత్తూరి సురేష్, క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి,పులి ఓబులరెడ్డి,కొల్లూరివెంకటేశ్వర్లు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తుమ్మల సుబ్బారావు, మండల అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్వర్లు, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న ఇండియా వేదిక నాయకులు

కొండపి : దశాబ్దకాలంగా పాలకులు కొండపి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించినట్లు ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌రావు తెలిపారు. మండల పరిధిలోని కె.ఉప్పలపాడు తదితర గ్రామాలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం, రైతులు, ఉద్యోగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తీసు కొస్తామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్న రాజు, సిపిఎం నాయకుడు మస్తాన్,సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ , సిపిఎం నాయకులు తెలిపారు. మండల పరిధిలోని అమ్మనబ్రోలులో కాంగ్రెస్ , సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికీ ద్రోహం చేసిన బిజెపిని దానికి మద్దతూ తెలుపుతున్న పార్టీలను ఓడించాలన్నారు. దేశంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చడంతో పాటు, రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం ఉందన్నారు. సారత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి విజేష్ రాజ్ , కాంగ్రెస్‌పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జెడి.శీలంను గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు టి. శ్రీకాంత్ , జె. జయంతిబాబు, యు.వెంకటేశ్వర్లు,కె.శ్రీను, రావెళ్ళ వెంకట్రావు, ప్రభుదాస్ ,జి. బసవపున్నయ్య, ఆంజనేయులు, గూడూరి ఆదినారాయణ, దేవరకొండ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండలో ప్రచారం నిర్వహిస్తున్న సుధాకర్‌రావు

కనిగిరి : ఆదరిస్తే కనిగిరిని అభివృద్ధి చేస్తానని ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. కనిగిరిలో ఎన్నికల ప్రచారం, రోడ్‌షో గురువారం నిర్వహిచారు. సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసికేశవరావు, సిపిఎం నాయకులతో కలిసి ఓటర్లను పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బిజెపితో టిడిపి, వైసిపిలు అంట కాగుతూ రాష్ట్రానికి అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని తెలిపారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతం అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేంద్ర, యు.పిచ్చయ్య, చెన్నకేశవులు, బషీరా తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షో నిర్వహిస్తున్న ఎంఎం. కొండయ్య

వైసిపిని సాగనంపాలి : కొండయ్య

ప్రజాశక్తి-వేటపాలెం

నిరంకుశ వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని టిడిపి చీరాల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం.కొండయ్య తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ పథకాల ద్వారా పేదలకు ఏంతో మేలు కలుగుతుందన్నారు. బీసీ డిక్లరేషన్ ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చీరాల ఎమ్మెల్యేగా తనను, టిడిపి బాపట్ల ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సజ్జ హేమలత, సూరగాని లక్ష్మి, గొడుగుల గంగరాజు, మువ్వల వెంకటరమణ, దుర్గాప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

'అన్నా'కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వైసిపి మార్కాపురం నియోజక వర్గ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని చిన్నారికట్ల గ్రామంలో ఉడుముల యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చిన్నారి కట్ల ఎస్‌సి కాలనీ, బీసీకాలనీ, నాయుడుబజార్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఉడుముల గురవారెడ్డి, ఎంపిపి మోరబోయిన మురళీకష్ణ, వైసిపి విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, మండల సేవాదళ్ పెసిడెంట్ కంది బాలవెంకటరెడ్డి, సర్పంచి గోసుల వెలుగొండయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్ ఇల్లూరి బాలకష్ణరెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల ప్రచారం

నాగులుప్పలపాడు : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని రాపర్ల ,మాచవరం, అమ్మనబ్రోలు, వినోదరాయునిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయకుమార్‌ను, టిడిపి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలగతోటి జాన్సన్ ,పీకా బైరేగి, మండే బాబూరావు, కొలకలూరి నాగార్జున, కందుకూరి శ్రీను,రాము, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఓటుకు నోటు షురూ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం, క్రిష్ణంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ అక్కలరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో అధికార పార్టీ నాయకులు ఓటుకు నోటు పంపిణీ మొదలెట్టారు. గురువారం పట్టపగలు నడిరోడ్డుపై ఓటర్ లిస్టు పరిశీలన చేసి ఒక్కో ఓటుకు రెండు వేల రూపాయల చొప్పున డబ్బులు పంచుతున్నారు. ఈ విషయం తెలిసి కూడా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు పట్టణంలోని 17, 18 వార్డులలోని 50 కుటుంబాలు కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైసీపీలోకి చేరాయి. వీరందరికీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుందూరు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డికి పట్టం కట్టి మరోసారి సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో దేమా శ్రీరాములు, బత్తుల శివప్రసాద్, మేకల బయన్న, కొత్తకోట పెద్దిరాజు, రాజయ్య, శంకర్ పాల్గొన్నారు.

వెల్లుపల్లిలో..

పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వెల్లుపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వెల్లుపల్లి సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైసీపీలోకి చేరారు. వీరందరికీ వైసిపి గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని అన్నారు.

కూటమి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు గెలుపు కోరుతూ..

జనసేన ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఎన్డీఏ కూటమి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు గెలుపు కోరుతూ జనసేన ఆధ్వర్యంలో పెద్దదోర్నాలలోని లహరి రిసార్ట్స్‌లో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన మండల కన్వీనర్ మురళి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో అమలుతోనే రాష్ట్రంతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అవినీతిమయంగా మారిందని, అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్‌కు కూటమిని గెలిపించాలని కోరారు. జగన్ పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. వ్యవస్థలన్నీ నాశనమయ్యాయన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు, 50 ఏళ్లు దాటిన బీసీలకు రూ.4 వేలు పెన్షన్, ప్రతి మహిళకు నెలకు రూ.1,500, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందిస్తామని అన్నారు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిలను గెలిపించాలని ఎరిక్షన్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామాంజనేయులు, మల్లికార్జున, రమేష్, అచ్చయ్య, టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, మాబు, అంబటి వీరారెడ్డి, లక్ష్మయ్య, గోపాల్, మల్లయ్య, బిజెపి నాయకులు గండి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ఆ పార్టీలను నమ్మొద్దు

ప్రజాశక్తి-కొమరోలు

రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, బిజెపి, జనసేన నాలుగు ప్రధాన పార్టీలు పేదల కడుపులు కొట్టి కార్పొరేట్ కంపెనీలకు, ధనవంతులకు సంపద సమకూరుస్తున్నాయని, వారిని నమ్మవద్దని గిద్దలూరు నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇసుకల జయరాజ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కొమరోలు మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. అగ్రకుల పార్టీలు రాజ్యాధికారాన్ని ఎప్పటికీ తన గుప్పిట్లోనే ఉంచుకోవాలన్న కుట్రతో ఎన్నికలను అత్యంత ఖర్చుతో కూడుకున్న ప్రక్రియగా మార్చివేశాయన్నారు. ప్రజలకు డబ్బు, మద్యం, వస్తువులు పంచి మోసపూరిత హామీలిస్తూ గద్దెనెక్కే పార్టీలు ప్రజా సమస్యలను పరిష్కరించవని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రజలకు అన్యాయం తలపెడుతున్న మోడీ మద్దతు కోసం ప్రాకులాడే వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. బహుజనుల కోసం పాటుపడే బిఎస్‌పి ఏనుగు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని జయరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గానుగపాలెంలో టీడీపీ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంతనూతలపాడు: సంతనూతలపాడులోని గానుగపాలెంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ల విజ యం కోరుతూ 104,105 బూత్‌ల పరిధిలోని గానుగపాలెంలో గురువారం ఇంటింటికీ తిరు గుతూ బ్యాలెట్ నమూనాను ఓటర్లకు చూపించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల ని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, చిట్టెంశెట్టి రామ లక్ష్మి, వంగపాటి బాలకాశమ్మ, మాడిశెట్టి చిన్న లక్ష్మి, ఆళ్లచెరువు ధనలక్ష్మి, వాళ్లచెరువు వెంకటేశ్వర్లు, గౌరీ సుస్మిత పాల్గొన్నారు.

వెంకటరావుకు పలువురి నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని ఎనికపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నల్లూరి వెంకటరావు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్ గురువారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, చీమకుర్తి మండల నాయకులు జీ రాఘవరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న బీఎన్

తెలుగుదేశం పార్టీని గెలిపించండి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలం తెల్లగట్ల, ముటుకుల, అక్కపాలెం, శతకోడు గ్రామాలలో గురువారం టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, డాక్టర్ మన్నె రవీంద్ర కోడలు మన్నె రాధిక పాల్గొన్నారు. గ్రామాలలో భారీ స్థాయిలో మహిళలు రోడ్ షో నిర్వహించి హారతులు, పూల వర్షంతో వారికి స్వాగతం పలికారు. ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో యర్రగొండ పాలెం నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి అయినా జరిగిందా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి రాగానే ముటుకుల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు నీరందిస్తామని తెలిపారు. ఒక్కసారి ఎరిక్షన్‌బాబుపై నమ్మకంతో ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి సాధిద్దామని, మన పిల్లల భవిష్యత్తు మార్చుకుందామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం లోని మొగుళ్లపల్లి పంచాయతీ పరిధిలోని రేగుమానిపల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ త్రిసభ్య కమిటీ మెంబర్ కన్నసాని రమణారెడ్డితో సహా పది వైసీపీ కుటుంబాలు గురువారం యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. యర్రగొండపాలెంలో తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు శనగా నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, ఒంగోలు

<u>ఇ.పి నం.1/2022</u>

ఇన్

<u>ఓ.ఏస్ నం. 447/2018</u>

మధ్యలో :

ఇంటూరి సుమతి .... డి.హెచ్.ఆర్/వాది

మరియు

1. కొండ్రగుంట నిర్మలమ్మ (లేటు)
2. కొండ్రగుంట హరీంద్ర చౌదరి పురఫ్ హరీంధ్రనాధ్ చౌదరి
3. కొండ్రగుంట లావణ్య.....జె.డి.ఆర్స్/ప్రతివాదులు

టు :

<u>2వ జె.డి.ఆర్ :</u>

కొండ్రగుంట హరీంధ్రచౌదరి పురఫ్ హరీంధ్రనాధ్ చౌదరి, తండ్రి వీరయ్య, వయస్సు 30సం.లు, డోరు నెం.7-323(7), సాంబశివనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

<u>3వ జె.డి.ఆర్ :</u>

కొండ్రగుంట లావణ్య, తండ్రి వీరయ్య, వయస్సు 32 సం.లు, డోరు నెం.7-323(7), సాంబశివనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నంబరు ఇ.పి. 1/2022 లో 2వ మరియు 3వ జె.డి.ఆర్స్ అయిన మీకు కోర్టుద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సమను నిమిత్తం శ్రీ కోర్టు వారి ఆదేశముల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై తెలిపిన ఇ.పి.నం. 1/2022 యొక్క తదుపరి వాయిదా తేది 27-06-2024న వున్నందున ఆ రోజు ఉదయం గం.10:30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గానీ, లాయరు గారి ద్వారా గానీ, హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనియెడల పైతెలిపిన ఇ.పి.నం. 1/2022 మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది 27-06-2024,
ఉదయం 10:30 గంటలకు.

ఇట్లు
దవళగిరి కోటేశ్వరరావు
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
శ్రీ జ్యోతి స్వరూప కాంప్లెక్స్,
జిల్లా కోర్టు ఎదురు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్: 9652242107.

టిడిపిలోకి స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్

ప్రజాశక్తి-చీరాల

జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుతో నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న ప్రజా బంధు ప్రగడ కోటయ్య మనవడు, స్వతంత్ర అభ్యర్థి పోలిశెట్టి శ్రీనివాసరావు టిడిపికి మద్దతు తెలుపుతూ తన పోటీని విరమించుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంఎం కొండయ్యకు మద్దతు తెలియజేసి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కొండయ్య శ్రీనివాస్‌కు తెలుగుదేశం కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసుతో ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు అని చీరాల అభ్యర్థి కొండయ్య గెలుపు కోసం కృషి చేసేందుకు తాను పోటీ నుంచి విరమించుకుంటున్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నియోజవర్గ ప్రజలు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విశ్వసిస్తూ తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాల వలన ప్రతి ఇంటికి 'సంక్షేమం' అందుతుందని, ఆంధ్ర రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. తనకు మద్దతు తెలియజేస్తున్న నియోజవర్గ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట డాక్టర్ సజ్జా హేమలత, 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసును పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొండయ్య

కాంగ్రెస్‌ను గెలిపించండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు గురువారం యర్రగొండపాలెం మండలంలోని యర్రగొండపాలెం, వై కొత్తపల్లి, మొగుళ్లపల్లి, మురారిపల్లి, కాశికుంటతండా, పుల్లలచెరువు మండలంలోని గారపెంట, పుల్లలచెరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లిల్లూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టబోయే తొమ్మిది పథకాలు ప్రజలకు వివరించారు. నియోజకవర్గాన్ని ఇప్పటి దాకా పాలించిన టిడిపి, వైసీపీ నాయకులు అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. దేశానికి,డ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో జతకట్టి తిరుగుతున్న అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేసే ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తనను గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం హయాంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. ఆడబిడ్డగా వచ్చిన తనను ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, నాసరయ్య, సూరి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు చౌదరి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అజితారావు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభిస్తున్న రోటరీ ప్రతినిధులు

మజ్జిగ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక బొమ్మల సెంటర్ సెంటర్లో రోటరీ క్లబ్, సపోర్ట్ సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నలభై రోజులు పాటు మజ్జిగ పంపిణీ కొనసాగే విధంగా క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్య వేక్షించారు. మజ్జిగ పంపిణీని క్లబ్ సీనియర్ సభ్యులు కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ గురువారం ప్రారంభిం చారు. ప్రోగ్రాం సమన్వయకర్త గడ్డిపాటి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈపాటికే కొనసాగుతున్న మంచినీటి చలివేంద్రం ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రతిరోజు 600మందికి మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రయాణికులు, వివిధ పనులుపై వచ్చే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పంబి సదా నందరెడ్డి, రోటరీ సభ్యులు పాబోలు వెంకన్న, కోమటి ఆంజనేయులు, కోట శ్రీనివాసరావు, తోకల కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పానెం హనిమిరెడ్డి

జగన్ పాలనలోనే సంక్షేమం

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని ప్రతి ఇంటికి మేలు చేసిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి కోరారు. మండలం లోని బండివారిపాలెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. వైసిపి మేనిఫెస్టో కరపత్రాల ను ప్రజలకు అందజేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం ఇచ్చి అగ్రభాగాన నిలబెట్టిన నేతని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే తిరిగి వైసిపి అధి కారానికి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రాను న్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. సర్పంచి పూండ్ల అనిల్ కుమార్, ఓరుగంటి కోటిరెడ్డి, బొల్లినేని రామకృష్ణ, బండి చెంచురామయ్య, చుండి రత్నబాబు, చుండి జాన్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం రూ.9లక్షలు

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలో సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 43 రోజుల హుండీ ఆదాయం గురువారం లెక్కించారు. రూ.9.53లక్షలు వచ్చినట్లు దేవస్థానం ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వర రాజు పర్యవేక్షణలో దేవస్థానం కమిటీ సభ్యులు, రాజ్యలక్ష్మి సేవా సంఘం, వికాస తరంగిణి మహిళా బృందం, పలువురు భక్తులు హుండీ నగదును లెక్కించారు.

సమాజవాది పార్టీని ఆదరించండి

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం మండలాల తోపాటు బాపట్ల పట్టణంలో సమాజ్ వాది పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి గొర్ల (మేధ) శ్రీనివాసరావు గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులతో కలిసి ఈనెల 13న జరగే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అల్లూరు, మంతెనవారి పాలెం, పిట్టలవానిపాలెం, జి ఎన్ పాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

పాలిసెట్‌లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

షేక్ ఖాదర్

డి జస్వంత్

షేక్ అబ్దుర్

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

పాలిసెట్ ఫలితాల్లో స్థానిక ఆదర్శ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర వ్యాప్తగా 1,42,035 మంది విద్యార్థులు పరీక్ష రాయగా స్థానిక ఆదర్శ హైస్కూలు విద్యార్థులు ఏడు మంది 15వేల లోపు ర్యాంకులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ తెలిపారు. పాఠశాలకు చెందిన షేక్ ఖాదర్‌బాషా 2693, డి జశ్వంత్ 5939, షేక్ అబ్దుల్ రెహమాన్ 6700, వి హరికిరణ్ 10405, కె జయసూర్య 11003, సయ్యద్ సమీర జాస్మిన్ 11372, డి దివ్యశ్రీ 15620 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

చంద్రబాబుకు కళాకారుల సంఘీబావం

ప్రజాశక్తి - అద్దంకి

గుమ్మడి గోపాలకృష్ణను సత్కరిస్తున్న కళాకారులు

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కళాకారులు, కళ రంగాన్ని కాపాడు కోవాలంటే కళాకారులు తీసుకొనే నిర్ణయాలే పరిష్కరిస్తాయని తెలుగు నాటక అకాడమీ మాజీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. కళా కారులకు దారి చూపే చంద్రబాబు కు రానున్న ఎన్నికల్లో అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలనతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అందులో కళాకారులు కూడా భాగస్వాములు కావాలని కోరా రు. కళా రత్న తెలుగు నాటక అకాడమీ మాజీ చైర్మన్ గుమ్మ డి గోపాలకృష్ణ స్థానిక నంద మూరి కళాపరిషత్ కార్యాల యంలో కళాకారులను ఉద్దే శించి గురువారం మాట్లాడా రు. కళాపరిషత్ టీం సభ్యులు గోపాలకృష్ణను శాలువా, జ్ఞాపికతో సత్కరిం చారు. నందమూరి కళా పరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు వెంకట సుబ్బయ్య, విప్పర్ల ప్రసాద్, షేక్ మీరావలి, షేక్ బడే సాహెబ్, విస్తర్ల వెంకటేశ్వర్లు, విష్ణు పాల్గొన్నారు.

ఓటు హక్కు సద్వినియోగంతోనే యువతకు భవిత

ప్రజాశక్తి - బాపట్ల

ఓటరు అవగాహన ర్యాలీ, విద్యార్థుల మానవహారం

ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారానే యువతకు మంచి భవి ష్యత్తు ఇచ్చినవారవుతారని స్వీప్ నోడల్ వై పిచ్చిరెడ్డి, గుణశీల అన్నారు. ఫోరం ఫర్ బెటర్, స్వీప్ ఆధ్వర్యంలో పట్టణంలో ఓటరు అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చిరెడ్డి మాట్లాడారు. ఓటు మన భవిష్యత్తునే గాక దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. ఓటే మన ఆయుధం అన్నారు. నాలుగు రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో అందరు విధిగా ఓటు వేయా లని సూచించారు. ఆహార విజ్ఞాన కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు, ఏడుకొండలు, బ్లెస్సి సాగర్ పాల్గొన్నారు.

పేద కుటుంబం ఇంటి నిర్మాణానికి

రూ.40 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రూ.40 వేల చెక్కు అందజేస్తున్న సర్దార్‌బాషా

బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం ప్రభుదేవా కాలనీకి చెందిన కట్ట తిరుపతమ్మ అనే నిరుపేద మహిళ పూరిపాక గత ఆదివారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. దీంతో తన ఇద్దరు చిన్న ఆడపిల్లలు యాశోద, దక్షవళి, బాబు కట్ట మహేష్‌తో కట్టుబట్టలతో మిగిలింది. ఆమె భర్త నెల క్రితం గుండెనొప్పితో మతిచెందాడు. ఆమెకు కడుపులో గడ్డ పెరుగుతుందని ఐదు నెలల క్రితం నుండే ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించినా డబ్బులు లేక వాయిదా వేస్తున్న తరుణంలో ఆ ఆమె భర్త చనిపోవడం అ కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. తన ఆరోగ్యం సరిగా ఉండక ఓ వైపు, కట్టుకున్న భర్త చనిపోవడంతో పాటు తను వుంటున్న చిన్న పూరిగుడిసె మంటల్లో తగలబడిపోవటంతో తన ముగ్గురు పిల్లలను చూస్తూ రోదించడం అక్కడి చూపురులకు కలిచివేసింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సూర్యశ్రీ ట్రస్ట్ ప్రవాస భారతీయులు, దాతలైనటువంటి పి అనిల్‌కుమార్ రూ.20వేలు, హృష్‌కేష్ రూ.10వేలు, శిల్ప రాఘవేంద్ర రూ.10వేల సహకారంతో ఇల్లు నిర్మాణానికి సూర్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం రూ.40వేల చెక్కు ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్‌భాషా ద్వారా బాధితులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా సూర్యశ్రీ ట్రస్ట్ ఈ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

గర్భిణులను ఎంసిహెచ్‌కు పంపేలా కృషి

డిఎంహెచ్ఒను కోరిన ఎంసిహెచ్ వైద్యులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

డిఎంహెచ్ఒను కలిసిన ఎంసిహెచ్ వైద్యులు

పిహెచ్‌సి, అర్బన్ హెల్త్‌సెంటర్ల ద్వారా గర్భిణులను కాన్పు కోసం మాతా శిశువైద్యశాలకు పంపేలా హెల్త్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లను కోరాలని డిఎంహెచ్ఒ సురేష్‌కుమార్‌కు ఎంసిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య విన్నవించారు. డిఎంహెచ్ఒను గురువారం ఆయన కార్యాలయంలో ఎంసిహెచ్ వైద్యులతో కలిసి ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. మాతాశిశు వైద్య శాలలో కాన్పు అవకాశాలను, నవజాత శిశువుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఎస్ఎన్‌సియు గురించి వివరించారు. డిఎంహెచ్ఒ సానుకూలంగా స్పందిం చారు. కార్యక్రమంలో ఎంసిహెచ్ వైద్యులు డాక్టర్ సతీష్, డాక్టర్ రసూల్, డాక్టర్ జ్యోత్స్న, గైనకాలజిస్టులు డాక్టర్ ఉషాబాల, శిరీష, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో డాక్టర్ అనగాని కమల

టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేనా, బీజేపీ కూటమి వల్లే సాధ్యమని డాక్టర్ అనగాని కమల పేర్కొన్నారు. పట్టణంలోని 14, 15వ వార్డుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఆమెకు ఘన స్వాగతం ఫలికారు. మే13న జరిగే ఎన్నికల్లో ఎంఎల్ఎగా అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

మాట్లాడుతున్న గంట అంజిబాబు

అవినీతి లేకుండా చేస్తాం

ప్రజాశక్తి - బాపట్ల

అవినీతి రహిత పాలనే లక్ష్యంగా బాపట్లను తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి గంటా అంజిబాబు అన్నారు. పట్టణంలో ఆయన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్కువ సమయం కారణంగా నియోజక వర్గంలోని ఓటర్లను అందరినీ ఇళ్లకు వెళ్లి ఓటు అడగలేకపోతున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో వైసిపి, టిడిపి ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే దిశగా జిమ్మిక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపీగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. సమావేశంలో దోనేపూడి దేవరాజు, మరియమ్మ, బక్కా రోశయ్య, దండు రేణుక, దేవరకొండ రాము, ఎస్‌విఆర్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

సంక్షేమం కోసం వైసిపిని గెలిపించండి

ప్రజాశక్తి - మార్కాపురం

రాష్ట్రంలో సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం పేదలకు అవసరమని, మార్కాపురంలో అన్న రాంబాబు సేవలు అవసరమని వైసిపి నాయకులు, 27వ వార్డు కౌన్సిలర్ కసెట్టి నగేష్‌కుమార్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఎగా అన్నా వెంకట రాంబాబును, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. వార్డులో గురువారం ప్రచారం నిర్వహించారు.

ప్రజలకు భరోసాగా ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూస్తామనే భరోసా ప్రజలకు కల్పించేందుకు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లుగా సిఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. కోల భీమునిపాడు, జమనపల్లి, వేములకోట గ్రామాల్లో సాయుధ బలగాలు గురువారం కవాతు నిర్వహించారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ఎస్ఐ ఎం వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి, దానికి మద్దతు ఇచ్చే టీడీపీ, వైసీపీలను ఓడించి, ఇండియా వేదిక అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావుని గెలిపించాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపల్లె సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గంగయ్య మాట్లాడారు. దేశంలో ప్రజల హక్కులను హరిస్తూ.. మతం పేరుతో ప్రజలను విడగొట్టడం, రైతులకు మద్దతు ధర అమలు చేయాలని పోరాటం చేస్తుంటే పోలీసులుతో కాల్పులు జరిపించటం, ప్రభుత్వ రంగ సంస్థలుని ప్రైవేటీకరణ చేయటం, కార్మికులకు ఉన్నా చట్టాలను హక్కులని హరించటం బిజెపి ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్రంలో విద్యుత్, చెత్త పన్ను, ఇంటిపన్నుల పెంపు పాపం వైసిపి ప్రభుత్వందేనన్నారు. ఇప్పుడు బిజెపితో జతకట్టి తెలుగుదేశం, జనసేనలు రాష్ట్రానికి ద్రోహం చేసే పాపంలో వాటాదారులయ్యాయన్నారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రజావాణిని అసెంబ్లీలో వినిపించడానికి ఇండియా వేదిక అభ్యర్థులని గెలిపించాలని కోరారు. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ప్రజలే గళం విప్పే మార్గం ఓటు హక్కు అని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఎన్ని ఓట్లు వేయగలిగితే భవిష్యత్తులో వచ్చేటువంటి ప్రభుత్వాలైన ప్రజా వ్యతిరేక విధానాలు ఆవలంబించకుండా ఉంటారని, కావున స్వేచ్ఛగా ప్రజలు చైతన్యంతో ఓట్లు వేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు కెవి.లక్ష్మణరావు, కె.ఆశీర్వాదం, సిహెచ్.ఆగస్టీన్, డి.శ్రీనివాసరావు, వై.నవీన్ పాల్గొన్నారు.

బీసీలంతా వైసిపికి అండగా ఉండాలి

రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని బీసీలంతా వైసిపికి అండగా ఉండి, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య కోరారు. గురువారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీల అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే జరిగిందన్నారు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టులలో బీసీలకు జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా బీసీలకు ఎంతో మంచి జరిగిందని చెప్పారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, బిసిసెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు పాల్గొన్నారు.

పోలింగ్ సమయంలో

కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడాలి

ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళసింగ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలింగ్ సమయంలో కోడ్ ఉల్లంఘన పరిస్థితులు ముందుగా గుర్తించి సమాచారం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. సూక్ష్మ పరిశీలకుల రెండో దశ శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో ఉంటే తక్షణమే ఆర్వోలకు లేదా సాధారణ పరిశీలకులకు సమాచారం ఇవ్వాలని పరిమళ సింగ్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో గుర్తించిన అంశాలను ఎప్పటికప్పుడు సంబంధిత దస్త్రాలలో నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ సమయంలో సూక్ష్మ పరిశీలకులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. 12వ తేదీన ఉదయం 9 గంటలకు మీకు కేటాయించిన నియోజకవర్గంలోని రిసెప్షన్ సెంటర్‌కు చేరుకోవాలన్నారు. తదుపరి పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అదేరోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ చేసే ప్రక్రియను గమనించాలన్నారు. పి ఓ లు, పోలింగ్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా గుర్తించి మీ దస్త్రాలలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల విధులు, పరిశీలించాల్సిన 18 అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజన్ సింగ్, నోడల్ ఆఫీసర్ పీవీ రమణ, ఎల్ డి ఎం శివకష్ణ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు పోస్టల్ బ్యాలెట్ బాక్సులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పొరుగు జిల్లాలలో ఓటు హక్కు కలిగి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు వేసిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను పటిష్ట బందోబస్తు నడుమ విజయవాడ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి తరలించారు. పొరుగు జిల్లాల ఉద్యోగులు ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఒంగోలు కేంద్రీయ విద్యాలయలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రంలో ఓట్లు వేసిన సంగతి తెలిసిందే. గురువారం స్థానిక స్పందన కార్యాలయం లో పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ వి.విశ్వేశ్వరావు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ ప్రక్రియను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల బాక్సులను తెరచి వాటిని జిల్లాల వారీగా విభజించి విజయవాడ లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయనికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సంతకాలు తీసుకుని పటిష్ట బందోబస్తుతో విజయవాడకు తరలించారు. కార్యక్రమం లో ప్రణాళిక అధికారి హిమబిందు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి నుంచి దామరాజు క్రాంతికుమార్, బిజెపి ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ ప్రతినిధి ఎస్‌కె రసూల్, టిడిపి ప్రతినిధి స్వరూప్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒకు అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ డి.సురేష్ కుమార్‌ను యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అభినందనలు తెలియజేశారు. స్థానిక డిఎం,హెచ్ఒ కార్యాలయంలో గురువారం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళూరి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా కమిటి అద్యక్షుడు జి.నాగేశ్వరరావు డిఎం,హెచ్ఒను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ సురేష్ కుమార్ ప్రకాశం భవనం ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.వాణిశ్రీ, డిఎంహెచ్.ఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మరో 3 రోజులు

అప్రమత్తంగా వ్యవహరించండి

- ప్రలోభాలపై ప్రత్యేక నిఘా
- కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో వచ్చే మూడు రోజులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ఎన్నికల కమిషన్ నిర్దేశం మేరకు తీసుకోవలసిన చర్యలను వివరించడంతోపాటు స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై సమీక్షించడానికి అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో గురువారం ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతా, ఖజాన్సింగ్, పోలీస్ పరిశీలకులు హసీబ్ ఉర్ రెహమాన్, జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్, జెసి ఆర్. గోపాలకష్ణ, వ్యయ పరిశీలకులు డూక్ బిస్వాస్, సాతే సందీప్ ప్రదీప్‌రావు, రోహిత్ సింధోరా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో కీలక దశకు చేరుకున్నామనీ, వచ్చే మూడు రోజులు విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కు 48 గంటల ముందు సమయంలో ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించరాదని స్పష్టం చేశారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా నిఘా పెట్టాలని, సి-విజిల్ ఫిర్యాదులపై మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బురకా ధరించి వచ్చే మహిళలను తనిఖీ చేయడానికి, వారిని గుర్తించడానికి ప్రత్యేక మహిళా సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని ఆయన సూచించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగుస్తుందని, 30 నిముషాల ముందునుంచే మైకుల ద్వారా ఈ విషయాన్ని ప్రకటించి, ఆరు గంటలకు కచ్చితంగా గేటు మూసివేయాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి భద్రతాపరంగా చేపట్టిన చర్యలను అబ్జర్వర్లకు వివరించారు. కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు అరవింద్ కుమార్ చౌరాసియా, మరో పరిశీలకులు మయూర్ కె మెహతా, డిఆర్ఒ ఆర్. శ్రీలత, ఏఎస్పి కె. నాగేశ్వరరావు, సబ్-కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ట్రైనీ ఐపిఎస్‌లు, వివిధ విభాగాల నోడల్ ఆఫీసర్లు, డిఎస్పిలు, సిఐలు పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

పాల్గొన్న మాగుంట, దామచర్ల కుటుంబసభ్యులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి-బిజెపి-జనసేన పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని 24వ డివిజన్‌లో బుధవారం వారు ఇంటింటి ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ద్వారానే సాధ్యమన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రచారంలో మాగుంట, దామచర్ల కుటుంబసభ్యులు

మరదలు సురేఖ రెడ్డి, చెల్లెలు సంధ్య హితా రెడ్డి, మేనకోడళ్ళు ప్రణతి, కీర్తి, మనవరాలు జాహ్నవి పాల్గొన్నారు. అదేవిధంగా దామచర్ల జనార్ధనరావు అక్క మాధవి, కుమార్తె అనిషా లక్ష్మి మరదలు డాక్టర్ హిమ బిందు, కోడలు హారిక, వారి కుటుంబ సభ్యులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, తెలుగుదేశం, జనసేన, బిజెపి డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరి అంటేనే అభివృద్ధి..

- భారీ మెజారిటీతో గెలిపించాలి..
- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివద్ధి చేసిన ఏలూరి సాంబశివరావు అంటే పర్చూరు.. పర్చూరు అంటే ఏలూరి అని మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ అభివర్ణించారు. ద్రోణాదులలో నిర్వహించిన ర్యాలీలో ఏలూరికి మద్దతుగా ఆయన మాట్లాడారు. ఈ ర్యాలీ సాంబన్న విజయోత్సవ ర్యాలీలా ఉందన్నారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో బడుగు బలహీన వర్గాలను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టారని చెప్పారు. నవరత్నాల పేరుతో 90 మోసాలు చేశారన్నారు. మద్యనిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నాసిరకం మద్యాన్ని తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడని చెప్పారు. ఈ కల్తీ మద్యం తాగి ఎందరో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. గ్రామాల్లో ఈ ప్రభుత్వంలో వితంతు పెన్షన్లు ఎన్ని వస్తున్నాయో లెక్కవేస్తే

టిడిపిలో చేరిన వారితో ఏలూరి

ఎంతమంది ప్రాణాలు మద్యానికి బలయ్యాయో తెలుస్తుందని మండిపడ్డారు. ఏలూరి సాంబశివరావుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ శాసనసభలో ఎలా మాట్లాడాలో ఎలా ప్రవర్తించాలో పాఠ్యపుస్తకాలలో ముద్రించి పిల్లలకు నేర్పించాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందన్నారు. ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్లకి రూ.10 వేల జీతం అందిస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే టిడిపి లక్ష్యం

రాష్ట్ర అభివద్ధి, యువత భవిష్యత్తు, పేదల సంక్షేమమే టిడిపి లక్ష్యంగా పని చేస్తుందని, రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని టిడిపి అభ్యర్థి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇసుక దర్శిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో గురువారం చేరారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఏగా తనను, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఏలూరి కోరారు.

ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిక

పర్చూరు: టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు సమక్షంలో పలువురు టిడిపిలో గురువారం చేరారు. కొల్లవారిపాలెం, పెద్దివారిపాలెం, నాగులపాలెం, చిమ్మిరిబండ, జొన్నతాళి, చిన్నగంజాం, కొత్తపాలెం, నాగండ్ల, ఉప్పుటూరు, కారంచేడు గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు స్వచ్ఛందంగా ఎంఎల్‌ఏ ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరారు.